కర్నూలు | నంద్యాల
వార్త
9 నవంబర్ , 2023 గురువారం పేజీలు 4

తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించండి

కర్నూలు, నవంబర్ 08, ప్రభాతవార్త : తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికలు, రెవెన్యూ అంశాలపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఎలక్ట్రోల్ రోల్ లో మరణించిన ఓటర్లు, అనామోలిస్ లేవు అనే సర్టిఫికేట్ ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు ఇవ్వాల్సి ఉన్నందువల్ల బూత్ లెవెల్ అధికారులు మరల ఒక్కసారి ఇంటింటికి వెళ్లి డ్రాఫ్ట్ రోల్ తో సరి చూసుకుంటూ సర్వే చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను ఆదేశించారు. అందులో చనిపోయిన వారు ఎవరైనా ఉంటే కుటుంబ సబ్యులతో సంబంధిత ఫారం లో దరఖాస్తు చేయించాలని, అలాగే డెత్ సర్టిఫికెట్ కూడా ఇప్పినీచుకోవాలన్నారు. డిసెంబర్ 2, 3 వ తేదీ లోపు ఇంటింటి సర్వే పూర్తి చేయాలన్నారు. డ్రాఫ్ట్ రోల్ లో వచ్చే క్లైములు, అబ్జెక్షన్లను తప్పనిసరిగా వెరిఫై చేసి పరిష్కరించాలన్నారు. ఎవ్వరికైనా ఓటు లేని వారు ఉంటే గుర్తించి వారితో అప్లై చేయించాలని అన్నారు. ఎన్నికలకు సంబందించి ప్రతికూల వార్తలు వస్తున్నాయని సంబంధిత వార్తలను ఒక్కసారి వెరిఫై చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ప్రాంతాలలో ఒక్క లొకేషన్ లో 4 పోలింగ్ స్టేషన్లు మించి ఉండకుండా చూసుకోవాలన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు వినియోగించుకోవడానికి రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం వెళ్లకుండా పోలింగ్ స్టేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన 6 రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ల ముసాయిదా జాబితాలో జరుగుతున్న చేర్పులు మార్పుల గురించి ఎప్పటికప్పుడు తెలియచేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ మధుసూదన రావు, కర్నూలు ఆర్డీఓ హరి ప్రసాద్, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని రూరల్,నవంబరు 8,ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి ఇంచార్జ,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోనబావి గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలోని 14వ వార్డులో కార్వన్‌పేటలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గోనబావి గ్రామంలో మీనాక్షినాయుడు ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని తెదేపా మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ సైకో జగన్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే 20లక్షల మంది యువతకు ఉపాధి రూ.3వేలు భృతి,బిసిలకు అన్ని విధాలుగా అండ ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు,ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు,ప్రతి విద్యార్థికి రూ.15వేలు,ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు,స్త్రీలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు వస్తేనే మన తలరాతలు మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగన్న,రామస్వామి, బుద్దారెడ్డి, ఇక్బాల్, శేఖన్న, వెంకన్న, ప్రతాప్‌రెడ్డి, అల్తాఫ్, ఇంతియాజ్,మాజీ కౌన్సిలర్ బాలాజీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీల అభివృద్ధికి కేంద్రం కృషి : కేంద్ర మంత్రి చౌహాన్

- రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందడం లేదు - పురందేశ్వరి
- కర్నూలు ట్రిపుల్ఐటి కళాశాలను సందర్శించిన బీజేపీ బృందం

కర్నూలు, నవంబర్ 8, ప్రభాతవార్త : అదేవిధంగా కమ్యూనికేషన్ శాఖ ఆధ్వర్యంలో 5జి యూజ్ కేస్ ప్రయోగశాలను అందించినట్లు వివరించారు. అంతేకాక భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి కావలసిన సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ డిఎం కళాశాల అభివృద్ధికి కేంద్రం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం లేదని ఆమె విమర్శించారు. 300 కోట్లతో కేంద్రం కళాశాల నిర్మాణానికి కృషి చేయగా... కళాశాలకు అవసరమైన అప్రోచ్ రోడ్డు, కాంపౌండ్ వాల్, నీటి సదుపాయం కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించకపోవడం విచారకరమన్నారు. కళాశాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ వాటాను ప్రజలకు వివరించేందుకే ఇక్కడికి వచ్చామన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చడం జరిగిందన్నారు. కళాశాలలో జరిగే రీసెర్చ్ అంశాలలో అభివృద్ధి ఉంటుందన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక విద్యాలయంకు రాష్ట్ర ప్రబుత్వం కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రబుత్వానికి ఆమె గుర్తు చేశారు. ఇప్పటికైనా విద్యాలయాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర పబుత్వం అందించి విద్యాలయాల ప్రతిష్ట మరింతగా పెరిగేందుకు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో త్రిబుల్ ఐటీ డిఎం కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా కర్నూలు ట్రిబుల్ఐటీ బిఎం కళాశాలకు సహకారం అందిస్తోందని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవి సిన్హా చౌహాన్, బిజెపి ర్రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి దేవ్ సిన్హా చౌహాన్, బిజెపి ర్రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కర్నూలు నగర శివారులో ఉన్న ట్రిపుల్ ఐటీడిఎం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం కళాశాల నిర్మాణానికి కేంద్ర ప్రబుత్వం రూ.300 కోట్లు అందించిందన్నారు.

పురంధేశ్వరీకి.. గజమాలతో సత్కారం..!

- కేంద్రమంత్రికి చౌహాన్‌కు శాలువతో సన్మానం
- బిజెపి యువనాయుడు శ్రీరాములు యాదవ్ అధ్వర్యంలో

కర్నూలు విద్య, నవంబరు 8, ప్రభాతవార్తః భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీని ఆ పార్టీ టి శ్రీరాములు యాదవ్ గజమాలతో ఘనంగా సన్మానించారు. బుధవారం కర్నూలు పర్యటనకు వచ్చిన ఆమెకు కర్నూలు నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు సర్కిల్‌లో గజమాలతో శ్రీరాములు యాదవ్ సన్మానించారు. ఆమెతో పాటు కేంద్ర కమ్యూనికేషన్ల సహాయ మంత్రి దేవసిన్హాచౌహన్ వారికి కూడ శాలువ కప్పి సన్మానించారు. శ్రీరాములు యాదవ్ ఇటీవల అమరావతిలో బిజెపిలో చేరారు. బిజెపి జిందాబాద్, నరేంద్రమోఢీ నాయకత్వం వర్ధిల్లాలి అని కార్యకర్తలు, అభిమానులు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు నీలకంఠ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల నగరూరు రాఘవేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేష్,జిల్లా పార్టీ ఇంచార్జీ అంకాలరెడ్డి.. 2లో

మాట తప్పని బుగ్గన..అభివృద్ధే చేయడమే లక్ష్యం..!

- : వైకాపాలో చేరిన టిడిపి నాయకులు, కార్యకర్తలు
- : టిడిపి నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారు
- : ద్వజమెత్తిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన

ప్యాపిలి నవంబరు8 ప్రభాతవార్త: డోన్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తూ ప్రజల మెప్పును పోందుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ప్యాపిలి నుండి హైదరాబాద్‌కు, నంద్యాల నుండి ప్యాపిలికి బస్సు సర్వీసులను ఏర్పాటు చేసి ప్రజల చేత శభాష్ అనిపించుకున్నారు. ప్యాపిలి మండలంలోని ఎస్.రంగాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వైకాపా నాయకులు బాలరంగడును పరామర్శించి అండగా నిలుస్తామని తెలిపారు. ప్యాపిలి బస్టాండు ప్రాంగణాన్ని పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు. అదే విధంగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రెండు బస్సు సర్వీసులను ప్రారంభించారు. ప్యాపిలిలో 30లక్షల నిధులతో చేస్తున్న షాదీఖానా మరమ్మత్తులను, గెస్ట్‌హౌస్, పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ అభివృద్ధి చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని ప్రకటించారు. పచ్చపార్టీల నాయకులకు మాత్రం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనిపించక పోవడం వారి గుడ్డితనానికి నిదర్శనమన్నారు. టిడిపి గెలిపిస్తే ప్రజలకు సెంటున్నర స్థలం ఇస్తామని ధర్మారం సుబ్బారెడ్డి మోసం చేస్తున్నారని ద్వజమెత్తారు. డోన్, ప్యాపిలిలో ఎంతమందికి స్థలాలు ఇస్తారని ప్రశ్నించారు. ధర్మారం గెలిచేది లేదు ఇచ్చేది లేదని చమత్కరించారు. నియోజకవర్గం నుండి గెలుస్తామని పగటి కలలు కనకుండ కంటి అపరేషన్ చేయించుకున్న చంద్రబాబును పరామర్శించడానికి వెళ్లమని సూచించారు. ప్రజలు ఎవ్వరిపై చీపుర్లు వేస్తారో అందరికి తెలుసన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపిని ప్రజలు చిత్తుగా ఓడిస్తారన్నారు.

వైకాపాలో చేరిన టిడిపి నాయకులు: మండలంలోని జలదుర్గం గ్రామానికి చెందిన 60 మంది టిడిపి కార్యకర్తలు, నాయకులు బుధవారం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు జలదుర్గం రసూల్, కొండారెడ్డి, నేరెడుచర్ల వెంకటేస్ ఆధ్వర్యంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన సమక్షంలో వైకాపా చేరారు. వైకాపాలో చేరిన వారికి కండువాలను కప్పి బుగ్గన సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ వైకాపాలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, వైకాపా విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీనివాసులు, డిఎం శశిభూషణ్, మీట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీరాములు, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, సర్పంచ్ లక్ష్మిదేవి, న్యాయవాదులు నాగభూషణంరెడ్డి, భాస్కరనాయుడు, స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి-సంక్షేమానికి సమ ప్రాధాన్యత

- అభివృద్ధి, సంక్షేమంలో ఇతర ర్రాష్ట్రాలకు ఆదర్శం..
- రెండో రోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం..
- మంచి చేస్తున్న జగనన్నను దీవించండి..: ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి.

కోసిగి, నవంబరు 8, ప్రభాతవార్త పేదలకు సంక్షేమ పథకాలు అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నను దీవించాలని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. బుధవారం కోసిగి 4వ సచివాలయం పరిధిలోని దుర్గనగర్, సిద్దప్ప ఎస్సీ కాలనీలో రెండో రోజు ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్‌లతో కలసి ఎంఎల్ఎ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు గురించి తెలుసుకున్నారు.. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ అనునిత్యం ప్రజల కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి నిండు మనస్సుతో ఆశీర్వాదించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.. జగనన్న ముఖ్యమంత్రి అయితే పేదలకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు రాష్ట్రం, మండలం అభివృద్ధి చెందుతుందన్నారు.. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమప్రాధాన్యతను కల్పించడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయన్నారు.. నవరత్నాల పథకాలను అమలు చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు.. అభివృద్ధి, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి జగన్ రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారన్నారు.. రానున్న ఎన్నికలల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలందరు మద్దతు పలికి నిండు మనస్సుతో జగనన్నను ఆశీర్వాదించాలని కోరారు..అనంతరం ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారించాలని అధికారులకు ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఇంజనీర్లు మల్లికార్జునరెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ వీరేష్, వ్యవసాయాదికారి రాజు, ఎపియం సత్యమ్మ, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు మాణిక్యరాజు, హోళగుంద కోసిగయ్య, హాజీ ఉస్మాన్, మఠం మహాంతేష్‌స్వామి, యువనాయకులు జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ జెడ్‌పిటిసి దళవాయి మంగమ్మ, సంజిపోగు రాజేష్, ఆర్ఐ తిక్కస్వామి, పందికోన నాగేష్, దొడ్డి నరసన్న, కెయి.నరసింహులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

'సంక్షేమ పథకాలు.. జగనన్నతోనే సాధ్యం

- ఎమ్మెల్యే కాటసానికి గొర్విమాను పల్లెలో జన నీరాజనం ..

గొర్విమానుపల్లె(కొలిమిగుండ్ల), నవంబరు 8, ప్రభాతవార్త : పార్టీలు, కుల మతాలకతీతంగా ప్రజలందరికీ గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమయ్యిందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెర్కొన్నారు. బుధవారం కొలిమిగుండ్ల మండలంలోని గొర్విమానుపల్లె, కొండమీదపల్లె గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు. గ్రామ వైసీపీ నాయకులు బోయ జగన్, సర్పంచ్ రామాంజనేయులు, ఎంపిటిసి పులి ప్రకాశ్‌రెడ్డి, అమర్ ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు మొదలుకొని సామాన్య ప్రజలు ఎమ్మెల్యే కాటసానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలు, వారికి చేరిన వివరాలను ప్రజలకు అందించారు. ప్రజల సమస్యలను ఎ ంతో ఓర్పుగా విన్న ఎమ్మెల్యే కాటసాని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వైసీపీ అందిస్తున్న సంక్షేమ పథకాలు అగకుండా వుండాలంటే, ముక్యమంత్రిగా జగన్ మరోసారి గెలవాలని, ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. కొండమీదపల్లె గ్రామం చిన్న మజరా గ్రామమైనా కూడా రోడ్డు నిర్మాణం, తాగునీటి సమస్య కోసం లక్షల నిధులు వెచ్చించి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, సత్యాల్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి కొండమీదపల్లె గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ చేరిన ముస్లిం మైనార్టీలు..

బనగానపల్లె,నవంబర్8,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీలు అషరాఫ్,జైను సలీమ్ షాబూన్, మహబూబ్ పీరా,మౌలాలి,కరీముల్లా,మహమ్మద్ గౌస్,పఠాన్ అమీర్,అబ్బాస్ జాబీర్,గౌస్,మారూఫ్,అబ్దుల్లా అమీర్,వెంకటష్ తదితరులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.ఈ మేరకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారికి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బనగానపల్లె పట్టణానికి చెందిన టీడీపీ మైనార్టీ నాయకులు,కార్యకర్తలు మంగళవారం టీడీపీని వీడి వైసీపీలో చేరడం జరిగిందని వీరందరికి వైసీపీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.బనగానపల్లె పట్టణంలో ముస్లిం మైనార్టీల కొరకు రూ.68లక్షలతో స్మశానవాటికలో ప్రహరిగోడలను నిర్మించడం జరుగుతుందని రూ.40లక్షలతో షియా మతస్థులకు ఇబాదత్ ఖానాను నిర్మించడం జరుగుతుందని చెప్పారు.ముస్లిం మైనార్టీల షాదిఖానా నిర్మాణం కొరకు రూ.1.20కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే షాదిఖానా భూమి పూజ మొదలుపెడతామని చెప్పారు.తెలుగుదేశం పార్టీ నాయకులు ముస్లిం మైనార్టీలకు ఏమి అభివృద్ధి చేశారో పట్టణ ముస్లిం మైనార్టీలకు తెలుసునని ఎవరి హయాంలో ముస్లింమైనార్టీల అభివృద్ధి ఆకాంక్షించి అభివృద్ధి జరిగిందో వారికి తెలుసునని చెప్పారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఎన్నో అవరోధాలను అదిరోహించి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని వీటిని కూడా టీడీపీ నాయకులు రాజకీయానికి వాడుకోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుల్‌రెడ్డి,వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు అత్తార్ జాహీద్ హుస్సేన్,అబ్దుల్ ఖైర్,అబ్దుల్ ఫైజ్, సైకిల్‌షాప్ మహబూబ్ వలి,అసద్, కిషోర్,రియల్‌ఎస్టేట్ యూనుస్,కలాం,ముక్తియార్,అత్తార్ అఖిల్ హుస్సేన్, ఖానిక్, బబ్లూ,సికిందర్,షాషా,షేక్ బురాన్,మహబూబ్ బాషా,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాల్లో ఇద్దరు కర్నూలులో ఒకరు ఉపాధ్యాయులు సస్పెన్షన్

నంద్యాల విద్య, నవంబరు 8, ప్రభాతవార్తః ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల్లో ముగ్గురు ఉపాధ్యాయులను అయా జిల్లాల విద్యాశాఖాధికారులు సస్పెన్షన్ చేశారు. వివరాల మేరకు కర్నూలు జిల్లాలోని కౌతాళం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తు వి భీమన్నను జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి సస్పెండ్ చేస్తు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న అరోపణలపై జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి ఆర్‌సినం.7519/ఏ3/2023 మేరకు బుధవారం జారీచేశారు. ఆంధ్రప్రదేశ్ కాండాక్టు రూల్స్1964, సిసిఏ రూల్స్ప్రకారం 1996 మేరకు సస్పెండ్ చేశారు. జిల్లాలో విద్యార్థినిల పట్ల ఏ ఉపాధ్యాయుడైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. నంద్యాల జిల్లాలో మున్సిపాలిటి పరిధిలోని ఇద్దరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి సస్పెండ్ చేశారు. డిఇఓ పొట్టిశ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీచేయగా ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రసాద్‌రావు, శ్రీనివాస్ నాయక్‌లు ఉదయం హాజరయి అనంతరం పాఠశాలలో లేకుండా పోవడం ఆ పాఠశాలలో వున్న 34 మంది విద్యార్థులు బెంచిలు ఉన్నప్పటికి వారిని కింద కూర్చోబెట్టడం డిఇఓ కళ్లారా చూశారు. పక్కపాఠశాల ఉపాధ్యాయులను విచారి ంచగా అందులో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు బయటకు వెళ్లారని తెలిపారు. ఎటువంటి అనుమతి లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులు బయటకు వెళ్లడాన్ని విద్యార్థులను వదిలేసి బయటకు వెళ్లడాన్ని, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారిని సస్పెండ్ చేశారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమకు కేటాయించిన విధులను తూచతప్పకుండా నిర్వహించాలని విద్యార్థుల క్షేమం, వారి అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని నిర్లక్ష్యం వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కేంద్ర మంత్రికి స్వాగతం పలికిన విట్టా రమేష్

ఆదోనిటౌన్, నవంబర్08, ప్రభాతవార్త; ప్రవాస్ యోజనలో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరుకు విచ్చేస్తున్న కేంద్ర మంత్రి దేవుసిన్హాచవాన్‌కి హైదరాబాద్ విమానాశ్రయంలో బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్ ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. కేంద్ర మంత్రికి శాలువా, పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారని చెప్పారు.

అమీలియో ఇన్స్టిట్యూట్ అఫ్ అలైడ్ హెల్త్‌కేర్ సైసెన్స్‌లో పారా మెడికల్ కోర్సులకు అడ్మిషన్లు

కర్నూలు అర్బన్, నవంబరు 8, ,ప్రభాతవార్తః పారా మెడికల్ నర్సింగ్ కోర్సులకు అమీలియో ఇన్స్టిట్యూట్ అఫ్ అలైడ్ హెల్త్‌కేర్ సైసెన్స్‌లో అడ్మిషన్లు జరుగుచున్నాయని కళాశాల చైర్మన్ సరళ, ప్రిన్సిపాల్ శాంతి దమయంతి పేర్కొన్నారు. అమీలియో హాస్పటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం పారా మెడికల్ కళాశాలను నూతనంగా ప్రారంభించామన్నారు. డిఎంహెచ్ఎ, డిఎంఎల్‌టి, డిఎంఐటి, డిఎంఎస్‌టి, డిఎఎన్ఎస్, డిసిఎల్‌టి, డిఆర్‌టిటి, డిఓఎం, డిఓఏ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈకోర్సులు చదివిన వారికి హెల్త్‌కేర్ అసిస్టెంటు ల్యాబ్‌టెక్నిషియన్, బయోమెడికల్ ఫైన్ ఇమేజింగ్ టెక్నాలజి, స్కానింగ్, ఎక్స్‌రే, అనేస్థిషియా, దయాలసిస్, కార్డియాలజి, ఈసిజి, రెడియోథెరిపి, టెక్నిషియన్స్‌గా అప్తమెట్రిక్, అసిసెంటు తదితర ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. ఇంటర్ చదివి డాక్టరు కాలేకపోయామే అనుకున్నవారికి వైద్యులకు సహకారంగా ఉండే పారా మెడికల్ కోర్సులు అభ్యసించవచ్చన్నారు. ఇంటర్‌లో బైపిసి లేదా ఇతర గ్రూపులు, ఓకేషనల్, ఓపెన్ ఇంటర్ పూర్తి చేసినవారు. రెండు సంవత్సరాల పారా మెడికల్ కోర్సులు చేయడానికి అర్హులన్నారు. ప్రవేశాలు పొందుట ఈనెల చివరితేది అన్నారు. జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన వర్తిస్తుందన్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశాలు పొందాలనుకునే వారికి ఈనెల 17 చివరి తేది అన్నారు. మరిన్ని వివరాల కొరకు 9787010101కు కాల్ చేయవచ్చు అన్నారు. లేదా అఫీసు వర్కింగ్ సమయంలో సంప్రదించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ నెఫ్రాలజిస్టు డా.శైలజా, రమేష్, రాములు పాల్గొన్నారు.

మహిళలు గర్భస్థ శిశువులను పిండం దశలోనే చంపేయడం నేరం

పత్తికొండ,నవంబరు 8,ప్రభాతవార్త : కొంతమంది మహిళలు గర్భస్థ శిశువులను పిండం దశలోనే చంపేస్తున్నారని ఇది చట్టరీత్య నేరమని న్యాయవాదులు కాశీ విశ్వనాథ్,రవిప్రకాష్,అబ్దుల్ రజాక్‌లు అన్నారు. బుధవారం పట్టణంలో గురు రాఘవేంద్ర గ్రామైక్య సంఘం పరిధిలోని మహిళా సభ్యులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భస్థ శిశువులను పిండం దశలోనే చంపడం నేరమని అలాగే బాల్యవివాహాలను కూడా అడ్డుకోవాలని పొదుపు మహిళలకు సూచించారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తుంటే దగ్గరలోని ఐసిడిఎస్ కార్యాలయంలో గానీ వెలుగు కార్యాలయంలో గానీ తెలియజేయాలని న్యాయవాదులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు ఇంచార్జ్,ఏపిఎం సర్వేశ్వర్,విఓఏ బ్రహ్మయ్య,పొదుపు మహిళలు పాల్గొన్నారు.

'అశోకా' ఉమెన్స్ కాలేజీలో ఘనంగా ఎంబిఏ,ఎంసిఏ విద్యార్థినీల 'ఓరియంటేషన్' ప్రోగ్రాం

- ఉన్నత లక్ష్యం-నిరంతర కృషితోనే ఏదైనా సాధ్యం..

కల్లూరు,నవంబరు 8,ప్రభాతవార్త : కల్లూరు మండల పరిధిలోని అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు 2023-24విద్యాసంవత్సరానికి నూతనంగా ప్రవేశాలు పొందిన ఎంబిఏ అండ్ ఎంసిఏ స్టూడెంట్స్‌కి 'ఓరియంటేషన్' ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించినట్లు అశోకా కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ హరీష్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిల్వర్‌జూబ్లీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రమణ్యకుమార్ పాల్గొని కాలేజ్ ఆడిటోరియంలో కాలేజీ వివిధ భాగాల అధిపతులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు తల్లిదండ్రులనుద్దేశించి వారు మాట్లాడుతూ నేటి యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకై నిరంతరం కృషి చేయాలని,స్కిల్స్ పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని,ఉన్నత 'లక్ష్యం-నిరంతర కృషితోనే ఏదైనా సాధ్యం' అన్నారు. అలాగే గత విద్యాసంవత్సరం 2022-23లో రాయలసీమలోనే అత్యధికంగా అశోకా కాలేజ్‌కు చెందిన 867మంది స్టూడెంట్స్ టాప్ ఎంఎన్‌సిలలో జాబ్స్ సాధించారని తెలియజేశారు. కృషి చేసిన ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ టీం,అశోకా కాలేజ్ మేనేజ్‌మెంట్‌కి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. అనంతరం ట్రైనింగ్,ప్లేస్‌మెంట్స్ హెడ్స్ జయకర్ జాన్సన్,విజయ్ క్రిస్టీలు ఫస్టియర్ స్టూడెంట్స్‌కి ఎంబిఏ అండ్ ఎంసిఏ విభాగాధిపతులు డా.టి శేషాద్రి కిరణ్,వి సుజాత మరియు ఇతర అధ్యాపకులను పరిచయం చేసి వారి కోర్సులపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫస్టియర్ ఎంబిఏ,ఎంసిఏ స్టూడెంట్స్,వారి పేరెంట్స్,కాలేజీ టీచింగ్,నాన్‌టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి'

కొలిమిగుండ్ల, నవంబరు 8, ప్రభాతవార్త : మాదిగ జాతి ఏస్సీ వర్గీకరణ ఆకాంక్షే ప్రధాన ధ్యేయంగా నవంబరు-11న సికింద్రబాద్‌లోని పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరుప మహాసభను మాదిగ జాతి మొత్తం తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ సీనియర్ నేత ఇరికమాను నాగేశ్వరరావుమాదిగ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎమ్మార్పీస్, ఎమ్మెస్పీ కార్యాలయం వద్ద మహాసభ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ రిజర్వేషన్ కల త్వరలోనే నెరవేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మనజాతి ముద్దు బిడ్డ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మాదిగల విశ్వరూప మహాసభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరవుతున్నందున మాదిగలు, మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుడు, మద్దిలేటి, అంజి, నాగన్న, ఓబులేసు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పి మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో : మరోవైపు మందకృష్ణ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్‌గారి దస్తగిరి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల అర్‌టిసి బస్టాండు ఆవరణంలో మాదిగల విశ్వరూప మహాసభ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తోళ్ల నాగాంజనేయులు, వెంకటక్రిష్ణయ్య, రామాంజనేయ, లింగాల రామ్మోహన్, మందా నారాయణ, దస్తగిరి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో సేవలు అందించడం పట్ల నిర్లక్ష్యం తగదు

- సీడీపీవో శంషాద్‌బేగం

బేతంచెర్ల,నవంబర్8,ప్రభాతవార్త: దేశంలో మాతా శిశుసంరక్షణలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవల పట్ల టీచర్లు,ఆయాలు నిర్లక్ష్యం వహించడం తగదని డోన్ ఐసీడీఎస్ సీడీపీవో శంషాద్‌బేగం అన్నారు.బుధవారం మండల పరిధిలోని రేపల్లె,వీరాయిపల్లె,వెంకటగిరి అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు బేతంచెర్ల పట్టణంలోని 6వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాల పట్ల నిర్లక్ష్యం వహించకుండా లబ్దిదారులైన బాధితులకు,శిశువులకు సక్రమమైన పద్ధతిలో అందించాలని ఆమె సూచించారు.ఆమెతోపాటు సూపర్‌వైజర్లు తిప్పమ్మ, రాధమ్మ,శోభారాణి,పరమేశ్వరి,పద్మావతి,అంగన్‌వాడీ టీచర్లు షేబారాణి, శ్రీదేవి, రమణమ్మ, అనూష, సంతోషా,దయమాని తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి వైఎస్సార్ బీమా మంజూరు పత్రాల అందజేత

బేతంచెర్ల,నవంబర్8,ప్రభాతవార్త: పట్టణం నుండి బనగానపల్లె వెళ్లు రహదారిలోని గుళాయిల మలుపుల వద్ద ఇటీవల చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దూదేకుల దస్తగిరి భార్య వన్నూరుబీకి వైఎస్సార్ బీమా కింద మంజూరైన రూ.4.90 లక్షల మంజూరు పత్రాలను నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,కమిషనర్ రమేష్ బాబులు బుధవారం అందజేశారు.వైఎస్సార్ బీమా ఎంతో మంది అభాగ్యుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని దీనిని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకుని పిల్లలను మంచి చదువులు చదివించుకునే విధంగా ఉపయోగించుకోవాలని చైర్మన్ సూచించారు.వారితోపాటు నగర పంచాయతీ సిబ్బంది,వైసీపీ నాయకులు ఉన్నారు.

పురంధేశ్వరీకి.. గజమాలతో సత్కారం..!

(తరువాయి) యాదవహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్నయాదవ్, ప్రజాపరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్యయాదవ్, బిజెపి అభిమానులు తిక్కన్న, పుల్లన్న, రంగసాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీరాములు యాదవ్ గత 15 సంవత్సరాలుగా రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి బిసి సంఘాల్లో ముఖ్యనాయకులుగా పనిచేస్తున్న విధితమే. జిల్లాలో బిజెపి బలోపేతం కోసం పనిచేస్తానని బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం పనిచేస్తానని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి సాగునీరు ఇవ్వాలి

- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

దేవనకొండ,నవంబరు 8,ప్రభాతవార్త : హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ,మాచాపురం గ్రామాల వరకు సాగునీరు ఇవ్వాలని అలాగే మండలంలోని చెరువులన్నింటికి హంద్రీనీవా ద్వారా నీరు మళ్లించాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఏపి రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో స్థానిక పాత తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా 30గంటల నిరవధిక దీక్షను రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ప్రారంభించారు. రైతుసంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్‌లు మాట్లాడుతూ నిత్యం కరువుతో అల్లాడుతున్న దేవనకొండ మండలంలో సాగునీటికి అనేక అవకాశాలు ఉన్నాయని కానీ పాలకుల చిత్తశుద్ధి లోపం,భాద్యతారాహిత్యం ప్రజల పట్ల,సమస్యల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం వలన మండల ప్రజానీకం నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్నారని విమర్శించారు. కరువు నుండి శాశ్వత విముక్తి చేసే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో మండలంలోని పైతట్టు గ్రామాలైన గుండ్లకొండ,గుడిమిరాళ్ల, బంటుపల్లి,బేతపల్లి,చెల్లెలచెలిమిల,బండపల్లి,కోటకొండ,పల్లెదొడ్డి,బురకుంట తదితర గ్రామాలకు సాగునీటి కోసం గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేస్తే గ్రావిటీ కింద 20వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని అలాగే చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు మళ్లించవచ్చన్నారు. మండలంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని మండలంలో జరిగే ప్రతి రైతు ఆత్మహత్య ప్రభుత్వ హత్యనేనని పేర్కొన్నారు. కావున మండలంలో ప్రతి ఎకరాకు నీరు ఇచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే ఆందోళనలు,ఉద్యమాలకు ప్రభుత్వందే భాద్యత అని పేర్కొన్నారు. ఈ దీక్షలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్,వ్యకాస మండల కార్యదర్శి మహబూబ్ భాషా,సీనియర్ నాయకులు బజారి,యువజన సంఘం నాయకులు శ్రీనివాసులు,రైతుసంఘం నాయకులు సుంకన్న,సుధాకర్,మార్కండేయులు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్‌భాషా,రాయుడు,మహేంద్ర, సింహాద్రి,పాండు, నాగేంద్ర,రమేష్, నాగేష్‌తో పాటు రైతులు కృష్ణ,కౌలుట్ల,ఓబయ్య,బజారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి,యువజన సంఘాల ఆద్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఆలూరు,నవంబరు 8,ప్రభాతవార్త : కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధనకై,విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి వెయ్యిరోజులు పూర్తవుతున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణకై బుధవారం తలపెట్టిన వామపక్ష,విద్యార్థి,యువజన సంఘాలు కలిసి ఆలూరు మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గోవర్ధన్,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి నారాయణ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగ,ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామిలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రైవేటు వారికి కారుచౌకగా అప్పగించాలని చూస్తుందని తెలిపారు. దేశానికి,రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ,విద్యార్థులకు ఉపాధి కల్పిస్తూ,దళిత,గిరిజనులకు రిజర్వేషన్లు ఇస్తూ,సొంత గనులు లేకపోయినా ఒడిదుడుకులు ఎదుర్కొంటూ లాభాలు గడించి రూ.3లక్షల కోట్ల ఆదాయం కలిగిన విశాఖ ఉక్కును కేవలం రూ.13వేల కోట్లకు అమ్మకానికి పెట్టడం దేశ ద్రోహం కాదా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇంత ద్రోహం చేస్తున్నా అధికారంలో ఉన్న వైసిపి,ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలు మోడీకి భజన చేస్తున్నాయి తప్ప నోరెత్తి ఒక్క మాట అనడం లేదన్నారు. మన భవిష్యత్తు కోసం ఫ్యాక్టరీని రక్షించుకోవడానికి రాష్ట్ర అభివృద్ధి కోసం స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టుకోవడానికి ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటం 1000రోజులకు చేరుకుందన్నారు. కేంద్రప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకోవాలన్నారు. అలాగే కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ బంద్‌లో విద్యార్థులు,యువకులు,కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష,విద్యార్థి సంఘాల నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజలందరికి ఆరోగ్య భరోసా..

ఆత్మకూరు నవంబర్8,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలందరికి ఆరోగ్య భరోసా కల్పించేందుకు వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు పూర్తి చేసుకొని 5వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రారంభించడం జరిగిందని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా తెలిపారు. బుదవారం పట్టణంలోని 4వ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రారంభించారు. ముందుగా వార్డు కౌన్సిలర్లు ఆరోగ్య సిబ్బంది మర్యాద పూర్వకంగా చైర్మన్ ఆహ్వానించారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య కేంద్రంను పరిశీలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎథిక్స్ కమిటి చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి చొరవతో ప్రజలకు మౌళిక ఆరోగ్య వైద్యసదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలియజేశారు. నిరుపేద కుటుంబాలలో ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన భరోసా ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, కౌన్సిలర్లు మిట్టకందాల మహ్మెతుల్లా, రంగస్వామి, బోరవెల్ రహిమాన్, మాజీ కౌన్సిలర్లు, జిల్లా వైసిపి జనరల్ సెక్రటరి తిమోతి, షఫీవుల్లా, మూర్తుజా, వైసిపి నాయకులు వరాల మాలిక్, బేస్తా శ్రీనివాసులు, కుదుస్, శాలి పైల్వాన్, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా బాణసంచా విక్రయించరాదు

చాగలమర్రి,నవంబర్8,ప్రభాతవార్త: లైసెన్స్ లేకుండా బాణసంచా విక్రయాలు చేయకూడదని ఆళ్లగడ్డ ఫైరెక్స్ అధికారి వీరారెడ్డి తెలిపారు.మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో కొంత మంది ఫ్యాన్సీ అండ్ జనరల్‌స్టోర్స్ యజమానులను ఆళ్లగడ్డ ఫైర్‌సేఫ్టీ అధికారి వీరారెడ్డి హెచ్చరించారు.ఆయన బుధవారం చాగలమర్రిలోని లైసెన్స్ పొందిన క్రాకర్స్ దుకాణాలను పరిశీలించి ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని యజమానులను ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని బాణసంచా అక్రమంగా విక్రయాలు చేయరాదని హెచ్చరించారు.అలాగే బాణసంచా దుకాణాల వద్ద ఫైర్‌సేఫ్టీకి నీళ్లను అందుబాటులో ఉంచాలన్నారు.

పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలి

ఆదోని రూరల్,నవంబరు 8,ప్రభాతవార్త

2022పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు,సీనియర్ నాయకులు మహదేవప్పలు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌టియు ఆదోనిఇ డివిజన్ స్థాయి సమావేశం ఎస్‌టియు భవన్ నందు జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ నాయకుడు ఈరన్నగౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018-19లో ఇచ్చిన సిపిఎస్ ఉద్యోగుల డిఏ బకాయిలు చెల్లించి 2022 పిఆర్‌సి బకాయిలు కూడా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వినర్ ఈరచంద్ర యాదవ్,మండల అధ్యక్షులు సుంకన్న,ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి,కౌతాళం మండల నాయకులు అంజినయ్య తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

హొళగుంద,నవంబరు 8,ప్రభాతవార్త : ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,టిఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో బుధవారం హొళగుంద మండల వ్యాప్తంగా కేజీ నుండి పిజి వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్‌కుమార్‌లు తెలిపారు. టిఎన్ఎస్ఎఫ్ మండల కమిటీ ఈ బంద్‌కు సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకై 32మంది ప్రాణత్యాగాలతో ఏర్పడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం అత్యంత దారుణమన్నారు. కేంద్రప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకోవాలన్నారు. 62మంది వామపక్ష ఎమ్మెల్యేలు వారి పదవికి రాజీనామా చేసి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి కీలకపాత్ర వహించారన్నారు. అలాగే కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలన్నారు.ఈ బంద్‌కు పెద్దఎత్తున విద్యార్థులు,యువకులు,కార్మికులు పాల్గొని జయప్రదం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు రాజు, మండల సహాయ కార్యదర్శి మల్లి,టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జున,మండల ఉపాధ్యక్షుడు నాగరాజు,ఏఐఎస్ఎఫ్ నాయకులు రవి,రాజేష్,ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గంగాధర్,పంపాపతి,గాది,గోవర్ధన్, బసవరాజు,మల్లి,అమీర్,నాగరాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

దేవనకొండ,నవంబరు 8,ప్రభాతవార్త : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని,కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష,విద్యార్థి,యువజన సంఘాల ఆద్వర్యంలో బుధవారం కేజీ నుండి పిజీ వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు రవి,రామాంజనేయులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32మంది ప్రాణత్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ పోరాటం నవంబరు 8నాటికి వెయ్యిరోజులు అవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. లాభాలు వస్తున్నా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తామన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతం కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ,కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం వామపక్ష,యువజన సంఘాల ఆద్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని బలమైన ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సింహాద్రి,సురేంద్ర,కళాశాల,పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

జాలవాడిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ

పెద్దకడబూరు,నవంబర్ 8,ప్రభాతవార్త: మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు బోయ ముక్కన్న,మునిస్వామి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.గ్రామంలోని ప్రతిఇంటికి తిరుగుతూ టిడిపి అధికారం చేపడితే ప్రజలకు అమలు చేసే ఎసంక్షేమ పథకాలకు చెందిన ష్యూరిటీ పత్రాలను అందజేశారు.ప్రతి ఇంటిలో సంక్షేమ పథకాల వివరాలను నమోదు చేసి మొబైల్ ద్వారా కేంద్ర టిడిపి కార్యాలయానికి మిస్డ్‌కాల్ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి తప్పకుండా అధికారంలోకి వస్తుందని ప్రజలంతా టిడిపికి అండగా ఉండాలని కోరారు.చంద్రబాబు పథకాలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.మూడు సిలిండర్‌లుఉచితం,మహిళలకు నెలకు రూ.1500,నిరుద్యోగ భృతి,పాఠశాలలకు వెళ్ళే పిల్లలకు రూ.20,000 తదితర వాటిని అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంబగిరి,భీమేష్,ఖాసిం,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడ్డ వృద్ధుడి ఆచూక

10న ఆదోని డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం

ఆదోనిలీగల్, నవంబర్ 08, ప్రభాతవార్త; ఆదోని ఆర్టీసీ డిపోలో ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ (9959225797) డీఎం కార్యక్రమ్నాన నిర్వహిస్తున్నట్లు డీఎం మహ్మద్‌రఫిక్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణికుల ఇబ్బందులు, ఏయే రూట్లలో బస్సులు నడపాలి, సంస్థ అభివృద్ధికి పాటుపడేవిధంగా ప్రయాణికుల నుంచి సలహాలు, వినతులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో ప్రజలు 9959225797 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని చెప్పారు.

సంతానం కాలేదని మహిళ ఆత్మహత్య

కొత్తపల్లి,నవంబర్ 8,ప్రభాతవార్త: మండల పరిధిలోని కపిలేశ్వరం గ్రామంలో తనకు సంతానం కాలేదని తీవ్ర మనస్థాపానికి గురియై రాజేశ్వరి అనే మహిళ పురుగుల మందు త్రాగి ఆత్మహాత్యాయత్నానికి పాల్పడింది. తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంభ జిల్లాలోని జల్లాపురం గ్రామానికి చెందిన రాజేశ్వరిని కొత్తపలి మండలం కపిలేశ్వరం గ్రామానికి చెందిన రామాంజనేయులుతో ఆరు ఏళ్ళ క్రితం ప్రేమ వివాహాఆం చేసుకున్నారు. వారు సంతోషంగాఆ ఉనాఆ సంతానం లేదని వారు చికిత్సలు చేయించుకున్న సంతానం కలుగక పోవడంతో ఆమె ఈ నెల 6వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహాత్యకు పాల్పడింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు కోలుకోలేక మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి తలి వెంకటలక్ష్మమ్మఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసే నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై హుశేన్‌బాష తెలిపారు.

దీపావళి బాణాసంచా పంపిణీ

పత్తికొండ,నవంబరు 8,ప్రభాతవార్త : పోచి మిరెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులకు బుధవారం శ్రీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం నందు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి బాణాసంచా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోచిమిరెడ్డి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ పోచిమిరెడ్డి కటుంబ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎంపిటిసిలు అనిత,నేనావత్ సరోజ,వార్డుమెంబర్ లైట్ నాగరాజు,మాజీ ఉప సర్పంచ్ కోటేశ్వరరావు,కె గోవిందరాజు,బసన్న,చక్కరాళ్ల కాంతరెడ్డి,మాజీ ఎంపిటిసి గణపతి,సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటికి సహకార బ్యాంకు సేవలు

ఆస్పరి,నవంబరు 8,ప్రభాతవార్త : ఇంటింటికి సహకార బ్యాంకు సేవలు,సహకార డిపాజిట్లపై అవగాహన కల్పిస్తామని సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో సొసైటీ పిఏసి చైర్మన్ ఎస్‌వి విజయమనోహరి,సొసైటీ సిఈఓ రామాంజనేయులు ఆదేశాల మేరకు స్థానిక సొసైటీ కార్యాలయంలో ఇంటింటికి సహకారం,సాకార సమాఖ్య డిపాజిట్ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ సహకార పథకం ద్వారా కరెంటు ఖాతా,సేవింగ్ ఖాతా తెరవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ పథకం ద్వారా జీరో ఖాతాను సొసైటీలో తెరిచినట్లయితే ఒక ఏడాదికి ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం కల్పించబడుతుందన్నారు. ఖాతాదారులు తాము పొదుపు చేసిన డిపాజిట్‌పై ఆకర్షణీయమైన వడ్డీ రేటు కల్పిస్తామన్నారు. అలాగే ఎటువంటి ఫీజు ఖర్చు లేకుండ బ్యాంకులో ఉచిత ఏటిఎం కార్డు ఇస్తామన్నారు. ఈ అవకాశం అక్టోబరు 30 నుండి 2024 జనవరి 30వరకు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సొసైటీ సిఈఓ అశోక్,సిబ్బంది నరసింహులు,హనుమంతు,లక్ష్మన్న,లక్షి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆదోనిటౌన్, నవంబర్08, ప్రభాతవార్త ; ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తనయుడు, యువనేత జయమనోజ్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 13, 14వ వార్డుల పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతతో పాటు జయమనోజ్‌రెడ్డి, కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షుడు దేవా, పార్టీ కార్యకర్తలు, నాయకులు పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆయా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని జయమనోజ్‌రెడ్డి భరోసానిస్తూ ముందుకు కదిలారు. నవరత్నాల్లో భాగంగా అమ్మ ఒడి, రైతు భరోసా, జగనన్న దీవెన, విద్యాదీవెన తదితర పథకాల ద్వారా ప్రతి ఇంటా లబ్ధి పొందడం జరిగిందన్నరు. యేడాదిలో ఒక్కొక్క కుటుంబం రూ.2 లక్షలు దాకా లబ్ధి పొందడం జరిగిందన్నారు. సంక్షేమ క్యాలెండర్‌ను ప్రతి గడపలోనూ ప్రజలకు అందజేశారు. జగనన్న ప్రభుత్వంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నరు. అన్నివర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ నామినేటెడ్ పదవులను కట్టబెట్టడం జరిగిందన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న పనులు, మేలును వివరించేందుకే సామాజిక సాధికారిక బస్సు యాత్రను చేపట్టారని చెప్పారు. ఈ బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రజల ఆశీస్సులు జగనన్నకు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు సన్ని, శ్రీనివాసరెడ్డి, చిరంజీవి, కౌన్సిలర్లు, సికిందర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

దిశ యాప్‌పై ప్రజలకు అవగాహన

వెల్దుర్తి,నవంబర్8,ప్రభాతవార్త : కర్నూలు జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్ ఆదేశాల మేరకు దిశ యాప్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వెల్దుర్తి సర్కిల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో మండలంలోని జిఎంఎస్‌కెలు,పోలీస్‌సిబ్బంది బుధవారం దిశ యాప్ గురించి వివరించారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట,ప్రధాన కూడళ్లలో ప్రజలకు దిశ యాప్ గురించి వారు వివరిస్తూ,వారి సెల్‌ఫోన్‌లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేశారు.దిశ యాప్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,ఏఎస్సై శివరామిరెడ్డి,హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్,ఎస్‌బి హెచ్‌సి ఖాజాహుస్సేన్,పోలీస్‌సిబ్బంది,జిఎంఎస్‌కెలు, హోంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

బంకుకు రాయకీయ అండ దండలా?

నంద్యాల,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి : నవనందులు కలిగిన నంద్యాల అంటే అన్నింటికి స ంచలనమే ఇక్కడ రాజకీయాలు మొదలు,నకిలీలకు, అక్రమాలకు, చోరీలకు, దైర్జన్యాలకు నిలయమే.అలాంటి ఒక చిన్న పాటి బంకును రోడ్డు మీద నుండి కదలించా లంటే ఇక్కడ ఎవరికి దమ్ము దౌర్యము చాలడము లేదని గుస గసులు వినిపిస్తున్నాయి.నేటి కంప్యుటరు కాలంలో అక్రమాలకు, అన్యాయాలు చేసే వారికి రాజకీయ అండ ఉంటుందనేది అందరికి తెలిసిన విషయమే కాని ఇక్కడ ఏకంగా ఒక బంకుకు రాజకీయ అండదండలు ఉన్నాయంటే ఇదీ ఒక సంచలనమే అంటున్నారు. వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ఒక పాత బంకుకు ఏకంగా రాజకీయ అండదండులు ఉన్నాయంటే ఇక్కడ జనం ముక్కున వేలు వేసుకుని నవ్వుకుంటున్నారు.దీనిని అక్కడి నుండి కదిలించే సత్తా ఎవరికి లేదనే అరోపనులు బలంగా ఉన్నాయి.దీనిని ఇక్కడి నుండి లేపాలంటే దాని వెనుక ఉన్న రాజకీయశక్తి ముందు ఎవరికి సాధ్యపడటము లేదని సమాచారము.ఇటీవల మున్సుపల్ సమావేషము జరిగినప్పుడు అ వార్డు కౌన్సిల్ సభ్యురాలు రాజ్యలక్ష్మి బంకును తొలగించాని కౌన్సిల్లో పిర్యాదు చేశారు.అక్కడ నుండి దానిని తొలగిస్తారా లేక మిగతా వారికి అక్కడ వ్యాపారాలు చేసుకోవడానికి అనుమతి ఇస్తారా అంటు ప్రశ్న లేవనెత్తారు.గతంలో రోడ్డు వేయు నపుడు అక్కడున్న వాటిని సమూలంగా తొలగించారు అయితే రోడ్డు వేయగనే అక్కడ ఈ బంకు ప్రత్యక్షమైంది. సమావేషము ముగిసి వారము రోజులు గడస్తున్న కూడా దానిని అక్కడి నుండి ఇంచి కూడా కదల్చలేదు.ఇక్కడ ఏదైన చేయాలంటే సంచనాలు జరుగుతాయని అందరికి తెలుసు ప్రవేటు వ్యక్తులను ప్రభుత్వానికి సంబందించిన అస్థి అక్రమించిన కూడా వారికి రాజకీయ పలుకుబడి ఉంటే అటు వైపు కన్నుఎత్తి చూడరు. అదే సామాన్యుడుపై అయితే ఒంటికాలిమీద వస్తారు. పలుకుబడి ఉన్న వారు ప్రభుత్వం స్థలాలు అక్రమించిన పట్టించుకోరు.ఇక్కడ స్టేడియం సమీపములో కోట్ల 6సెంట్లల్లో షెడ్లు వున్నా అ షెడ్లు ప్రవేటు వ్యక్తులవా? లేక మున్సుపాల్టివా? అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.దీనిని మున్సుపాల్టి అదికారులే తేల్చాల్సి ఉంది. అలాగే పాత రావూస్ వద్ద పార్క్ మాస్టరు ప్లాన్‌లో రోడ్డు వుందంటు వెనుకవైపు వున్న ఒక రాజకీయ నాయుడికి లబ్ది చేకూర్చే విదముగా హడావుడిగా ఉదయంయ 4గంటలకు మూడు జేసిపిలు బారీ పోలీస్తు బందో బస్తు మద్య కూల్చివేసిన విషయం విదితమే అలాగే అటోనగరు సమీపములో ఒక షెడ్డు వేసిన అటు వైపు అదికారులు అటు వైపు వెళ్లితే ఓట్టు నంద్యాలలో బంకులకు కూడా రాజకీయ అండదండలు ఉన్నాయా ఈ బంకు నాయకులు వెనుక ఉండి నడిపిస్తున్నారా ఏమిటి విచిత్రము అంటు నవ్వుకుంటున్నారు.

ప్రతి రోజు డయల్ యువర్ డీఎం..

ఎమ్మిగనూరు క్రైం, నవంబర్ 08 ప్రభాతవార్త: ఎమ్మిగనూరు ఏపిఎస్‌ఆర్టీసి డిపో పరిసర ప్రాంతంలో ఉన్న ప్రయాణికులకు ఈనెల 10వ తేది శుక్రవారం నుండి ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక ఏపిఎస్‌ఆర్టీసి డిపో మేనేజర్ బి.అమర్నాథ్ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రయాణికులు ఏవైనా సమస్యలు, సూచనలను తెలపాలని ఆయన కోరారు. ప్రయాణికులు డైల్ యువర్ డిఎం కార్యక్రమం సెల్:9959225796 నంబర్‌కు కాల్ చేయాల్సిందిగా డిపో మేనేజర్ తెలిపారు.

ఆస్పరిలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఆస్పరి,నవంబరు 8,ప్రభాతవార్త : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం,విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఈశ్వర్,రమేష్,రవిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32మంది ప్రాణత్యాగాలతో ఏర్పడిన ఉక్కు పరిశ్రమ ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ చేస్తున్న పోరాటంలో విద్యాసంస్థలను బంద్ చేయించామన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటం నేటికి వెయ్యిరోజులు అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణను చేయాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండ,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు ఇవ్వకపోయినా,నూతన పరిశ్రమ ఏర్పాటు వంటి విభజన హామీలను నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నిద్రమత్తులో నటిస్తున్నారని రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలే ఎక్కువయ్యాయని ఆరోపించారు. మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రానికి రావాల్సిన హక్కులను అడిగితే ఎక్కడ కేసులు పెడతారోనని జగన్ భయపడుతున్నారన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ,కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మన్న,యువరాజు, రాఘవేంద్ర,గాంధీ,నవీన్,రామకృష్ణ,జశ్వంత్ తదితరులున్నారు.

తేదేపాతోనే రాష్ట్ర ప్రజల అభివృద్ధి సాధ్యం - బీసీ ఇందిరారెడ్డి

బనగానపల్లెరూరల్, నవంబర్8,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీతోనే రా ష్ట్ర ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బీసీ ఇందిరారెడ్డి నిర్వహించారు.అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలను అక్కడికి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవలే జరిగిన మహానాడులో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందని అందులో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.ఇందులో మహాశక్తి పథకం ద్వారా 18-59 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి మహిళలకు నెలకు రూ.1500ల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.ఇదేకాకుండా మహిళలు ప్రయాణించడానికి ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతన్నకు ఏటా రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా యువగళం నిధి ద్వారా ప్రతి నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతిని అందజేస్తూ టీడీపీ అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాల్లో అనేక పరిశ్రమలు నెలకొల్పి వారికి ఉద్యోగాలు ఇవ్వడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా భర్తీ చేస్తామన్నారు.దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్క పిల్లవాడికి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తున్న సమయంలో ప్రజలకు అనేకమైన హామీలు ఇవ్వడం జరిగిందన్నారు.వాటిని నేడు విస్మరించడం జరుగుతుందన్నారు.ఒక ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు.పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు,ఆర్టీసీ చార్జీలు,విద్యుత్ చార్జీలు,వంట గ్యాస్‌వంటి ధరలు ఆకాశన్నంటడంతో ప్రజలు వాటిని కొనే పరిస్థితిలో లేరన్నారు.కావునా ప్రజలు వైకాపా ప్రభుత్వానికి మరొకసారి అవకాశం ఇవ్వకుండా ప్రతిఒక్కరు టీడీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో తమ్మడపల్లె టీడీపీ నాయకులు శివరామిరెడ్డి,నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

వెల్దుర్తి,నవంబర్8,ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 11న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న విశ్వరూప మహాసభకు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు,దళిత సోదరులు వేలాదిగా తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.వైకె.విశవనాథ్ అన్నారు.మండలంలోని కలుగోట్ల గ్రామంలో బుధవారం ఆయన ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్‌తో కలిసి దళితవాడలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించారు.మాదిగ,ఉపకులాలకు న్యాయం జరిగేందుకు అహర్నిశలు శ్రమిస్తూ ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశాల్లో పెట్టాలనే డిమాండ్‌తో ఈ మహాసభ లక్షలాది మందితో నిర్వహిస్తున్నామన్నారు.మనమంతా కలిసి హైదరాబాద్‌కు వెళ్లి ఈ సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్,బండారి విజయకుమార్,కలుగోట్ల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెడ్డిపోగు రత్నమయ్య,రెడ్డిపోగు బ్రహ్మం,తిరుపాల్,వెంకటేశ్వర్లు,అయ్యన్న,జమ్మన్న,తిరుపాల్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

బేతంచెర్ల,నవంబర్8,ప్రభాతవార్త: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో విద్యార్థి సంఘాల పిలుపు మేరకు బుధవారం మండలంలోని విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా ముగిసింది.ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల బంద్‌కు ముందుగానే పిలుపునివ్వడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు సెలవును ప్రకటించడం జరిగింది. ప్రైవేట్ విద్యాసంస్థలు అక్కడక్కడా ప్రారంభమైనప్పటికి ఆయా విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థల వద్దకు వెళ్లి ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కును ప్రైవేట్‌పరం చేయకుండా అడ్డుకునేందుకు చేస్తున్న ఉద్యమంలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునివ్వడంతో విద్యాసంస్థల నుండి ఒక్కసారిగా విద్యార్థులందరూ బయటకు రావడం జరిగింది.దీంతో విద్యాసంస్థల బంద్ సంపూర్ణమైంది.విశాఖ ఉక్కును ఆంధ్రులను కాదని ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వాలు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తే ఎలాంటి ఉద్యమాలకైనా వెనుకాడబోమని ఇప్పటికే ప్రారంభించిన ప్రయత్నాలను ప్రభుత్వాలను విరమించుకోవాలని లేనియెడల ఎలాంటి ఉద్యమాలకైనా వెనుకడబోమని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.ఆయా కార్యక్రమాల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్,ఎస్ఎఫ్ఐ నాయకుడు మధుశేఖర్‌లతోపాటు పలువురు నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకునేందుకు పచ్చని చెట్లను పెంచుదాం

నంద్యాల విద్య, నవంబరు 8, ప్రభాతవార్త:భూమిపై జీవరాశుల జీవనం పెంపొందడానికి కాలుష్యాన్ని తగ్గించడం కోసం పర్యావరణంలో వస్తున్న మార్పులకు పచ్చని మొక్కలు పెంపకం చాల అవసరమని పోలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం వెంకటేశుడు జిల్లా గ్రీన్‌కోర్ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం జడ్పీస్కూల్ అవరణలో ఖాళీగా వున్న ఒక ఎకరా స్థలంలో గ్రీన్‌కోర్ అధ్వర్యంలో సభ్యుడు ఆ పాఠశాల ఉపాధ్యాయులు దేవనాల శ్రీనివాసులు చొరవతీసుకొని జంగిల్ కంపచెట్లుగా వున్నఆ స్థలంలో తన సొంత నిధులతో బాగుచేయించి మొక్కల పెంపకానికి అనువుగా చేశారు.పర్యావరణంలో వస్తున్న మార్పులకు భూ గర్భజలాల అభివృద్ధి చేయడం కోసం భూ తాపాన్ని తగ్గించడం కోసం జీవరాశులకు, మనష్యులకు అక్సిజన్ అందించడం కోసం ఈ ఏర్పాట్లు చేశామని తెలిపారు. అడవుల సంరక్షణకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు అమలు చేసి అడవులను రక్షించాలన్నారు. పాఠశాల అవరణలో 60 వివిధ రకాల జాతులకు చెందిన మొక్కలను నాటారు. వీటిని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించేందుకు ఉపాధ్యాయలు దేవనాల శ్రీనివాసులు ఆర్థికసాయం చేయడం అతన్ని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ కెవి సుబ్బారెడ్డి, సుందర్‌రావు, జగన్‌మోహన్‌రెడ్డి, కవితా, గోరుకల్లు హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించే ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవాలి

అవుకు,నవంబర్8,ప్రభాతవార్త: ప్రభుత్వ,మోడల్ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించే ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ అవుకు మండల కార్యదర్శి ఓబులేసు బుధవారం డిమాండ్ చేశారు.పట్టణంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ విద్యార్థులను గొడ్డును బాదినట్లు బాదుతూ తమ తల్లిదండ్రులకుగాని,విద్యార్థి నాయకులకుగాని చెబితే విద్యార్థులకు టీసీలు ఇచ్చి పంపిస్తామని విద్యార్థులను బైపిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఇటువంటి వారి పై జిల్లా విద్యాధికారులు వెంటనే స్పందించి వారి పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఓబులేసు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రేమాభిమానాలతో నడుచుకుంటూ వారిని చదువులో మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మదన్,రమాకాంత్,మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో దేశంలోనే ఆదర్శ పాలన

తుగ్గలి,నవంబరు 8,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన సచివాలయ వ్యవస్థతో దేశంలోనే ప్రజలకు ఆదర్శ పాలన కొనసాగిస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొనా న్నరు. బుధవారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో రూ.67.24లక్షల వ్యయంతో నిర్మితమైన సచివాలయం,ఆర్‌బికె భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఎంపిటిసి లక్ష్మీదేవి, సర్పంచ్ మనీంద్ర,కొట్టాల వెంకట్రాముడు,కోటిరెడ్డి,నాగభూషణంరెడ్డి,వెంకటేష్‌లు పూలమాలలు వేసి డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పండితులచే వేదమంత్రాల సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించి సచివాలయం ఆర్‌బికెలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సిఎం జగనన్నతోనే సాధ్యమవుతుందన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి నూతన భవన సముదాయాలను నిర్మించి అందులో వివిధ శాఖల సచివాలయ సిబ్బందిని నియమించి ప్రజలకు అతి చేరువలో సేవలు అందించేందుకు పెద్దసంఖ్యలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించారన్నారు. సచివాలయ వాలంటీర్ వ్యవస్థతో సంక్షేమ పథకాలను డివిటి ద్వారా ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఆర్‌బికె ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచి రైతులకు అందించడం జరుగుతుందన్నారు. రైతు తన పొలంలో విత్తనం వేసింది మొదలు పంట పండించే వరకు రైతులకు సేవలందిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి గ్రామంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి న

లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలి - కలెక్టర్ డా.సృజన

కర్నూలు, నవంబర్ 08, ప్రభాతవార్త : నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి వివిధ ప్రబుత్వ పథకాల అమలుపై జిల్లా అధికారులు మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కి సంబంధించి తుగ్గలి, ఆలూరు, ఆదోని, పెద్దకడుబూరు, ఆదోని అర్బన్ మండలాలలో గ్రౌండింగ్ శాతంలో 10 రోజుల నుండి ఎలాంటి పురోగతి లేదన్నారు... సిమెంట్, స్టీల్ కు ఇబ్బంది లేనప్పటికీ ఎందుకు గ్రౌండింగ్ శాతంలో పురోగతి లేదని కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. వచ్చే సోమవారం నాటికి గ్రౌండింగ్ శాతంలో కచ్చితంగా పురోగతి కనిపించాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. పిఎంఏవై లబ్దిదారుల అవార్డ్స్ కు సంబంధించి ఒక్క కోడుమూరు మండలంలో ఫొటోస్, వీడియో తీసి అప్లోడ్ చేయకపోవడంతో రాష్ట్రంలో కర్నూలు జిల్లా శాతం తక్కువగా నమోదు అయిందన్నారు. హౌసింగ్ కి సంబంధించిన ప్రతి ఒక అంశంలో కోడుమూరు మండలం వెనుకబాటులో ఉందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కన్సిస్టెంట్ రిథమ్‌కు సంబంధించి పాఠశాల తనిఖీల్లో మరింత పురోగతిని సాధించాలన్నారు. తనిఖీల్లో గుర్తించి హెడ్మాస్టర్ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. చిప్పగిరి, హోళగుంద మండలాల్లో అంగన్వాడీ తనిఖీలు తక్కువగా చేశారన్నారు. ఆరోగ్య శ్రీ యాప్ ఇన్స్టాల్ చేయడంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామాల్లో ఎందుకు వలసలు జరుగుతున్నాయి అనే అంశంపై ప్రొఫార్మా రూపొందించడం జరిగిందన్నారు. ఈ ప్రొఫార్మా ప్రకారం పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ టీమ్ లు గా ఏర్పడి సర్వే చేసి వివరాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆడుదాం ఆంధ్ర కి సంబంధించి సెలెక్ట్ చేసిన గ్రౌండ్ వివరాలు, ఫోటోలు సెట్కూరు సిఈఓకు పంపించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

9,10 తేదీలలో మాక్ పోల్ :డీఆర్ఓ

ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి

కర్నూలు, నవంబర్ 08, ప్రభాతవార్త : జిల్లాలో జరుగుతున్న ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం ఈరోజుతో పూర్తి అయిందన్నారు. ఈనెల 9,10 తేదీలలో నందు మాక్ పోల్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి.కే మధుసూదన్ రావు తెలియజేశారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 లో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ కే మధుసూదన్ రావు సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 16 వ తేదీన మొదలైన ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం ఈరోజుతో పూర్తి అయిందని, ఈనెల 9,10 గురువారం, శుక్రవారం కలెక్టరేట్ నందు మాక్ పోల్ నిర్వహించడం జరుగుతుంది. ఈ మాక్ పోల్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వారి అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు గురు మరియు శుక్రవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల వారు ఫోటో గుర్తింపు కార్డుల కొరకు బూత్ స్థాయి ఏజెంట్లకు సంబంధించిన లిస్టును సమర్పించాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. ఎన్నికలకు సంబంధించిన స్పెషల్ క్యాంపెయిన్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. అబ్జెక్షన్స్, క్లెయిమ్స్ ఏమైనా ఉంటే నిర్ణీత ఫారాలలో డిసెంబర్ 9 లోపల సంబంధిత అధికారులకు అందజేయాలని డిఆర్ఓ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

కార్డుప్రైమ్ 2వర్షన్ విధానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె,నవంబర్8,ప్రభాతవార్త: బనగానపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కార్డు ప్రైమ్ 2వర్షన్ విధానాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ విధానంలో నూతన విప్లవాత్మక మార్పులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందని అందులో నంద్యాల,విశాఖపట్నం,అనకాపల్లి,శ్రీబాలాజీ జిల్లాల్లో ప్రయోగాత్మకంగా సోమవారం నుంచి ప్రారంభించడం జరిగిందని ఈ నాలుగు జిల్లాల్లో పూర్తిస్థాయిలో అమలైన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా కార్డుప్రైమ్ 2వర్షన్ విధానాన్ని తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.ఈ విధానం ద్వారా మోసాలు చాలా వంకు అరికట్టడం జరుగుతుందని చెప్పారు.కార్డుప్రైమ్ 2వర్షన్ ద్వారా నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అలాగే సమస్యలను పరిష్కరించేందుకు కార్డుప్రైమ్ 2వర్షన్ విధానం పనిచేస్తుందని తెలిపారు. వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి,జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, బనగానపల్లె సబ్‌రిజిస్ట్రార్ శ్రీధర్‌గుప్తా, జూనియర్ అసిస్టెంట్ శంషుద్దీన్,మంజుల,షాకీర్,ఇమ్రాన్,రైటర్ రామకృష్ణయ్య,బచ్చు మధుసూదన్,సుబ్బరాయుడు,మల్లేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం: ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..

కోసిగి, నవంబరు 8. ప్రభాతవార్త : గ్రామీణ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా స్వయం సహాయక సంఘంలోని మహిళలు జీవనోపాధి పెంపొందించుకునేందుకు స్త్రీనిధి ద్వారా రుణ సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ఏది సాధించాలన్నా మహిళలకే సాధ్యమని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో స్త్రీనిధి జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దయాసాగర్ అధ్యక్షతన, ఆదోని క్లస్టర్ మేనేజర్ సాత్విక్, ఏసీ జనార్ధన్, ఏపియం సత్యమ్మల ఆధ్వర్యంలో కోసిగిలోని 13 గ్రామైఖ్య సంఘాలకు సంబందించిన మహిళలకు రూ.2.06 కోట్ల స్త్రీనిధి రుణాలను మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి చేతుల మీదుగా, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఆయన పంపిణి చేసారు.. ముందుగా వైకేపి కార్యాలయం ముందు మొక్కలను నాటారు.. అలాగే పొదుపు మహిళలు ఎంఎల్ఎను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ మాట్లాడుతూ లక్షలాది నిరుపేద కుటుంబాలు నేడు స్త్రీనిధి ద్వారా మెరుగైన జీవనోపాధి చేపట్టి ప్రగతి పథంలో ప్రయాణిస్తున్నారన్నారు.. ముఖ్యంగా స్త్రీనిధి రుణ వాయిదాల చెల్లింపులో మరింత పారదర్శకత, క్షేత్రస్థాయి సిబ్బందిలో జవాబుదారి తనాన్ని తీసుకొచ్చేందుకు స్త్రీనిధి ప్రభుత్వ బ్యాంకు

ద్వారా ఈ రుణాలను అందించడం జరుగుతోందన్నారు.. గతంలో పొదుపు సభ్యురాలు రుణవాయిదా మొత్తాన్ని స్వయం సహాయక లీడర్ ద్వారా గ్రామ సమాఖ్యకు చెల్లించడం, గ్రామసమాఖ్య ఖాతా నుండి గ్రామ సంఘం అధ్యక్షురాలు ద్వారా వీఓఏ స్త్రీనిధి ఖాతాకు బదిలీ చేయడం జరిగేదన్నారు.. అయితే ప్రస్తుతం పొదుపు గ్రూపులోని సభ్యురాలే నేరుగా రుణ వాయిదాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు.. ఇక గ్రామాల్లో ప్రైవేట్ రుణాలను ఇచ్చేందుకు వస్తున్న మైక్రో ఫైనాన్సీ కంపెనీల ద్వారా మహిళలు రుణాలు పొందరాదన్నారు.. ఇక రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగా జగనన్న కాలనీలు మహిళల పేరుతోనే, చేయూత, చేదోడు, అమ్మఒడి, రేషన్‌కార్డులు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీది మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.. పొదుపు సంస్థలలో ఒక్కొ సభ్యురాలికి రూ.50 వేల నుండి సుమారు రూ.3 లక్షల వరకు రుణసదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న నేతృత్వంలో ఏర్పాటు చేయడం మహిళలకు ఎంతో ప్రయోజనకరమన్నారు.. కోసిగి మండలంలోని మండల కేంద్రమైన కోసిగిలో మాత్రమే ఉంటున్న 13 గ్రామైఖ్య సంఘాలకు సంబందించి 78 పొదుపు గ్రూపులలోని 400 పొదుపు మహిళలకు ఒకేసారి నేరుగా రూ.2.06 కోట్ల నిధులను స్త్రీనిధి ద్వారా అందించడం హర్షనీయమన్నారు..అనంతరం స్త్రీనిధి ద్వారా మహిళలకు మంజూరైన రూ.2.06 కోట్ల భారీ చెక్కును ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి పొదుపు అధికారులు, మండల నాయకుల సమక్షంలో మహిళలకు అందించారు..ఈ కార్యక్రమంలో మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగిల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, మండల వైకాపా అధ్యక్షులు బెట్టన్నగౌడ్, నాయకులు ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, మాణిక్యరాజు, బుల్లి నరసింహులు, మఠం మహాంతేష్‌స్వామి, నాడిగేని నాగరాజు, దళవాయి మంగమ్మ, వైకేపి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు..

'వైసీపీ నేత మృతికి ఎమ్మెల్యే కాటసాని నివాళి

పెట్నికోట(కొలిమిగుండ్ల), నవంబరు 8, ప్రభాతవార్త : మండలంలోని పెట్నికోట గ్రామం మాజీ సర్పంచ్, వైసీపీ నేత కొప్పుల వెంకట శివారెడ్డి అనారోగ్యం కారణంగా ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం పెట్నికోట గ్రామానికి చేరుకొని శివారెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. శివారెడ్డి కుటుంబానికి వైసీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా వుంటుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు శివారెడ్డికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైకాపాకు దూరమైన బత్తుల రమేష్

ప్యాపిలి, నవంబరు8(ప్రభాతవార్త): మండలంలోని ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన బత్తుల రమేష్ వైకాపాకు దూరంగా ఉండటం మేలని తెలిపారు. ప్యాపిలిలో బుధవారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ 2014 నుండి వైకాపాకు సేవలు చేస్తూ 2019 లో కలచట్ల పంచాయితీ సర్పంచ్, ఎమ్పీటిసి స్వంత ఖర్చులతో గెలిపించామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి తమ సేవలను గుర్తించడం లేదన్నారు. వైకాపా విజయానికి కృషి చేస్తున్న తమకు తగిన గుర్తింపు ఇవ్వక పోవడం బాధగా ఉందని వా పోయారు. గుర్తింపు లేనప్పుడు పార్టీకి దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. వైకాపా లో కొంతమంది ఎటువంటి సేవలు చేయకుండ మాటలు చెప్పే వాళ్ళనే నమ్ముతున్నారని, తమ వంటి సేవలు చేసే నాయకులు దూరంగా ఉండటమే శ్రేయస్కరమని బత్తుల రమేష్ తెలిపారు.

పేదల తలరాతలు మార్చింది జగన్ ప్రభుత్వం

నంద్యాల క్రైం, నవంబరు 8, ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే వినూత్న కార్యక్రమానికి నేటి నుండి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా పార్లమెంటు అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలు, మండల అధ్యక్షులు నాయకులతో కలిసి సంబంధిత సచివాలయాల వద్దకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను తెలియజేస్తు అర్హత ఉండి పథకాలు రానివారికి పథకాలు అందేలా చేయడం జరుగుతుందన్నారు. 2014-19లో టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలో కుళ్లు, కుతంత్రాలు, మోసాలతో ఏర్పాటు చేశారని ప్రజలకు ఏమి చేసింది లేదని కేవలం వైసీపీ ప్రభుత్వంపై నోరుందికదా అని మాట్లాడిన మాటనే మాట్లాడుతూ అరోపణలు చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను ఎంతవరకు నేరవేర్చారో అనే అంశాలను రెండు పార్టీల మధ్య ఉన్న తారతమ్య బేధాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను తూచతప ప్రకుండా నేరవేర్చడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర తలసరి ఆదాయం ఎంత నేడు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆదాయం ఎంత అని గుర్తించాలని రాష్ట్రం ప్రధమస్థానంలో ఉందని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో 34,408 మందికి ఉద్యోగాలు ఇస్తే జగన్ ప్రభుత్వంలో 4.93 లక్షల ఉద్యోగాలు కల్పించగా అందులో పర్మనెంట్‌గా 2.13 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగంలో వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన పురోభివృద్ధిని తెలియజేశారు. ఎల్లోమీడిలో వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు ఇచ్చిన హామిలను సంక్షేమాన్ని మరువకుండా చేశారని తెలిపారు చంద్రబాబు నైజం యావత్తు రాష్ట్ర ప్రజలకు తెలుసని యద్దేవా చేశారు. శిల్పా రవి మాట్లాడుతూ వైఏపీనీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో దశలవారిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం పారదర్శకపాలనపై ప్రజలకు తెలపడం జరుగుతుందన్నారు. వైసీపీ నుండి ఎంత లబ్దిపొందారు సంక్షేమ పథకాలు ఇచ్చారా ఇవ్వలేదా అనే విషయంపై తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. 14 సంవత్సరాల చంద్రబాబు పాలనలో అవినీతి అక్రమాలకు పెద్దపీట వేసిందని తెలిపారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో ఏఒక్కటి కూడ నేరవేర్చని ఘనుడని అరోపించారు. రాష్ట్రంలో చేపడుతున్న బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకొని ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిచూడాలని తెలిపారు. ఈకార్య క్రమంలో మాజీ జడ్పీటిసి సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాంషావలి, కౌన్సిలర్ సమ్మద్, వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, బుగ్గరపు నాగరాజు, నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

ప్రజలు చూపిన ఆదరణ మరువలేనిది - ఎమ్మెల్యే

నందికొట్కూరు,నవంబర్ 8,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతమైందని ఇందులో నియోజకవర్గంలో ప్రజలు చూపిన ఆదరణ మరువలేనిదని ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. ఈనెల 7న ముచ్చుమర్రిలో ముగిసింది. దీంతో బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి ఆయనచే కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు, ఇంకా సమస్యలు ఉంటే తెలుపండి అని ఇంటింటికి వెళ్ళడం జరిగిందని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమకు అందుతున్న పథకాలపై సంతృప్తిని వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి మద్దతు తెలిపారని ఆయన తెలిపారు. సి.యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని ఎన్నో హామీలను కూడా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, వైకాపా ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేయడమే కాక మళ్ళీ జగన్‌కు అండగా నిలుస్తామని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రుజువు అయిందన్నారు. నియోజకవర్గంలో 86 సచివాలయాలు, 152 గ్రామాలలో 162 రోజులో దిగ్విజయంగా పూర్తి చేశామని, వచ్చిన నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని, ఇందులో అధికారుల పాత్ర అమోఘమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యాక్షులు వంగాలల శిద్దారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్‌హుశ్శేన్, ధర్మారెడ్డి, జిల్లాల ప్రధాన కార్యదర్శి డా.వనజ, ఎస్సీ,ఎసీఈ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్‌రాజ్, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు సగినేల వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇనాయత్లు, వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జలకళతో రైతుల కళ్ళల్లో ఆనందం : ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

తుగ్గలి,నవంబరు 8,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ పథకంతో రైతుల కళ్ళల్లో ఆనందం నింపారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని రాంపల్లి గ్రామ రైతు ఏకాశి రాఘవయ్య రాంపల్లి క్రాస్ రోడ్డులోని తన పొలంలో వైఎస్సార్ జలకళ పథకం ద్వారా మంజూరైన బోరును ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రత్యేక పూజలు చేసి బోరును స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ వైఎస్సార్ జలకళ పథకం కింద తుగ్గలి మండలంలోని రైతులకు ఉచితంగా బోర్లు వేయడంతో పాటు వాటికి సరిపడే కరెంటు మోటర్లు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. పాదయాత్ర సందర్భంగా రైతుల కష్టాలను కల్లారా చూసిన ముఖ్యమంత్రి జగనన్న అధికారంలోకి వస్తే రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే అనేక సంక్షేమ పథకాలతో పాటు మెట్ట ప్రాంతం భూముల్లోని,అర్హులైన దరఖాస్తు చేసుకున్న రైతులందరికి వైఎస్సార్ జలకళ ద్వారా రైతుల పొలాల్లో జియాలజిస్ట్ ద్వారా భూగర్భ జలాలను పరిశీలించి వారు అనుమతి ఇవ్వగానే అసిస్టెంట్ పిడీ ద్వారా అనుమతిని పంపి రైతుల పొలాల్లో బోర్లను వేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ జలకళ పథకం దేశంలో మరెక్కడా లేదన్నారు. రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి జగనన్న చరిత్రలో నిలిచిపోతారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పద్మావతి,ఏపిఓ రామకృష్ణ,ఈసి ప్రదీప్‌కుమార్,టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు రాజు, సందీప్,బాలు,శేఖర్‌రెడ్డి, సుంకప్ప,రాజు నాయక్,రాము నాయక్,సీనియర్ మేటీలు చిరంజీవితో పాటు మరింతమంది పాల్గొన్నారు.

బాణసంచా అక్రమనిల్వపై చర్యలు - ఎస్పీ కృష్ణకాంత్

కర్నూలు, నవంబర్ 08, ప్రభాతవార్త : జిల్లాలో ప్రబుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారిపై పేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్‌లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు వారి నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్య లు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 100 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం..

ఎమ్మిగనూరు క్రైం, నవంబర్ 08 ప్రభాతవార్త: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌లో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల అధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ నందు ధర్నా నిర్వహించారు. ఈసంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి మహేంద్రబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, పీడిఎస్ఓ తాలుకా నాయకులు సురేంద్ర బాబులు మాట్లాడుతూ విద్యార్థులు యువజనలు 32 మంది బలిదానంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అయిందని 23వేల ఎకరాల విస్తీర్ణంలో కేవలం 4800 కోట్ల పెట్టుబడితో ప్రారంభమై కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు 54 వేల కోట్లు తిరిగి చెల్లించి 32 లక్షల టన్నుల నుంచి 74 లక్షల టన్నులకు సామర్థ్యాన్ని పెంచుకొని నేడు మూడు లక్షల కోట్లు విలువ చేసే ఆస్తులతో లక్షల మందికి ఉపాధిని కల్పిస్తూ విశాఖపట్నం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్టీల్ ప్లాంట్‌ను ఫోక్సోనే విదేశీ కంపెనీకి కట్టబెట్టడానికి కేంద్ర బిజేపి ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీకి అనుబందంగా ఇనుప గనులు కేటాయించకుండా ఉక్కు ఫ్యాక్టరీలో నష్టాలతో నడవడంతో ప్రైవేటీకణ చేస్తామని ప్రకటించడం దారుణం అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ యాజమాన్యం 2022-23 సంవత్సరానికి గాను తన ఖర్యులను తగ్గించుకొని ఎక్సలెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్‌లో నేషనల్ అవార్డు సాధించిందని, లాభాల బాట పట్టించిందని, అదేవిధంగా కరోనా కష్టకాలంలో ఉక్కు కర్మాగారం నుండి రాష్ట్రానికి కావలసిన ఆక్సిజన్ అందించి ఎంతోమంది ప్రజలు చనిపోకుండా కాపాడిందని, ఇలాంటి ప్రభుత్వ ఆస్తిని, ప్రజల హక్కులు కాలరాయడానికి బిజేపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు తిప్పికొట్టాలని, అదేవిధంగా కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కలిప్పించడానికి కడపలో ఉక్కు పరిశ్రమ రాయలసీమ ప్రాంత ప్రజలకు సంజీవిలా ఉపయోగపడుతుందని, లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధినిస్తుందని, ఇలాంటి సంజీవిని ఆయన ఉక్కు ఫ్యాక్టరీ కడపలో ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలకే పరిమితమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటిక